# పత్రికా ప్రకటన

**తేది.02.04.2018.**

## ఏడుగురు గంజాయి స్మగ్లర్‌లను అరెస్ట్ చేసిన విజయవాడ పోలీసులు

గంజాయి అక్రమ రవాణాపై విజయవాడ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై కమీషనరేట్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాలు, రవాణాకు ఆస్కారం ఉన్న రహదారుల్లో విజయవాడ పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఏజెన్సీ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని వివిధ ప్రాంతాలకు నగరం మీదుగా రవాణా చేస్తున్న గంజాయిని భారీ మొత్తంలో పట్టుకుని, నిందితులను అదుపులోకి తీసుకోవడం జరుగుతోంది. గంజాయి అక్రమ రవాణాను కట్టడి చేసే క్రమంలో తొలుత గంజాయి రవాణాకు పాల్పడుతున్న పాత్రదారులను అదుపులోకి తీసుకోవడం, తద్వారా ముఖ్య సూత్రదాలను అరెస్ట్ చేసి, గంజాయి రవాణా మూలాలను ఛేదించడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో గంజాయి తరలించేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు వ్యక్తులను కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధి వారధి వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 40 కిలోల గంజాయిని మరియు ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ పరిధి పెదఅవుటుపల్లిలో ముగ్గరు వ్యక్తులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 50 కిలోల గంజాయిని మొత్తం 90 కిలోల గంజాయిని కృష్ణలంక మరియు ఉంగుటూరు పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**కృష్ణలంక పోలీసులు పట్టుకున్న నిందితుల వివరాలు :**

గంజాయి రవాణా గురించి కృష్ణలంక పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు ది. 1/2.04.2018న రాత్రి కనకదుర్గమ్మ వారధి వద్ద నిఘా ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీ చేపట్టడం చేయడం జరిగింది. ఈ క్రమంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఈ క్రింది నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, 40 కిలోల గంజాయి వారి నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు :**

1) తమిళనాడు మధురై, ఉసలంపట్టికి చెందిన సుబ్బు ప్రభాకరన్ (37) (శ్రీరామ్ చిట్‌లో చిరుద్యోగం చేస్తాడు)
2) విశాఖజిల్లా, చింతపల్లి మండలం, ఛౌడపల్లికి చెందిన కొర్రా అప్పల స్వామి (20) (కార్పెంటర్ పని చేస్తాడు)
3) విశాఖజిల్లా, చింతపల్లి మండలం, ఏ.అన్నవరంకు చెందిన వంతల కమలహాసన్ (30) (కూలి పనులు చేస్తాడు)
4) విశాఖజిల్లా, జి.కె.వీధి మండలానికి చెందిన నాదెళ్ళ తరుణ్ (20) (కూలి పనులు చేస్తాడు)

పై నిందితులు గంజాయిని చెన్నైకి రవాణా చేయడానికి ప్రయత్నిస్తుండగా అరెస్ట్ చేయడం జరిగింది.

గతంలో ఇదే తరహాలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ప్రభాకరన్ మామ రఘుపతి మరియు సుబ్బు సోదరుడు ప్రకాశ్‌ను ది. 18.2.18న పెనమలూరు పోలీసులు పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**ఉంగుటూరు పోలీసులు పట్టుకున్న నిందితుల వివరాలు :**

1) విశాఖజిల్లా గోలిగొండ మండలం కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన కన్నూరి వెంకటరమణ (40)
2) విశాఖజిల్లా చింతపల్లి మండలం రాచవలస గ్రామానికి చెందిన పాంగి సురేష్ (35)
3) విశాఖజిల్లా చింతపల్లి మండలం కోటగున్నలు కాలనీకి చెందిన పాంగి సత్తిబాబు (25)

పై ముగ్గరు వ్యక్తులు విశాఖ జిల్లా నుండి వివిధ ప్రాంతాలకు గంజాయిని చేరవేయడం జరుగుతోంది. ది.1.4.18న పెద అవుటుపల్లి వద్ద చెన్నై వెళ్ళే వాహనాల కోసం ఎదురు చూస్తుండగా ఉంగుటూరు పోలీసులు వలపన్ని వీరిని పట్టుకుని, వీరి వద్ద నుండి 50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పైన పేర్కొన్న రెండు కేసులలో ముఖ్య సూత్రదారులను పట్టుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, లా అండ్ ఆర్డర్-2 ఇంచార్జ్ ఏడిసిపి శ్రీ షేక్ నవాబ్ జానీ గారు, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ కె.శ్రీనివాసరావు గారు, కృష్ణలంక ఇనెస్పెక్టర్ శ్రీ చెంద్రశఖర రావు గారు, కంకిపాడు ఇనెస్పెక్టర్ శ్రీ ఆర్.శివాజి గారు పాల్గొన్నారు.

--xx--